



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మార్చి 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## రాష్ట్రాన్ని ఆదర్శంగా మారుద్దాం

**బడ్జెట్ భేటీ సందర్భంగా ఉభయసభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**తెలంగాణ కేవలం పురోగమించడమే కాకుండా రూపాంతరం చెందుతోంది**

**అన్ని వర్గాల సంక్షేమానికి, సుస్థిర పురోగతికి ప్రభుత్వం బాటలు వేస్తోంది..**

**యువత, మహిళల సాధికారత కోసం పథకాలు, కార్యక్రమాలు**

**రేపటి తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవబోతోంది**

**యువ, డైనమిక్ సీఎం సారథ్యంలో ప్రభుత్వానిది దృఢమైన సంకల్పమన్న గవర్నర్**

హైదరాబాద్: 'తెలంగాణ కేవలం పురోగమించడమే కాకుండా రూపాంతరం చెందుతోంది. సమ్మిళితత్వం, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ అనే విజన్.. సాహసోపేత సంస్కరణలు, ప్రజా కేంద్రీకృత సుపరిపాలన, నిర్ణయాత్మక నాయకత్వంతో సాకారమవుతోంది. అన్ని వర్గాల సంక్షేమానికి, సుస్థిర పురోగతికి ప్రభుత్వం బాటలు వేస్తోంది సమానత్వం, పురోగతిలో దేశానికి దిక్సూచి అయ్యే తెలంగాణ నిర్మాణానికి సంఘటితంగా, విశ్వాసంతో, స్థిరమైన నిబద్ధతతో అందరం కలిసి ముందుకు సాగుదాం..' అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో బుధవారం ఉదయం ఉభయసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి అమలు, లక్ష్యాలు, ప్రభుత్వ విజయాలను వివరించారు. గవర్నర్ మాట్లాడుతున్నంతసేపు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నిరసన నినాదాలు చేస్తూనే ఉన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చేయి చూపటం ద్వారా పలుమార్లు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. మరోవైపు గవర్నర్ కీలకాంశాలను ప్రస్తావించినప్పుడల్లా..అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం ప్రకటించారు. గవర్నర్ 35 నిమిషాల పాటు ఆంగ్లంలో ప్రసంగించారు. 'రాష్ట్రంలోని ప్రతి పౌరుడు కలలుగన్న దిశలో పురోగమించేందుకు అవసరమైన అవకాశాలను కల్పించే నిబద్ధతకు అద్దం పట్టేదిగా ఈ బడ్జెట్ సమావేశం ఉండనుంది. తెలంగాణ రాష్ట్రానికి రైతాంగమే ప్రాణం. మన ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేందుకు వారి కృషే కీలకం. అలాంటి రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. తొలుత హామీ ఇచ్చినట్టుగా

(మిగతా 2వ పేజీలో)

## ఆదాయం పెరిగితేనే పథకాలు నడపగలం

**::: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**రాష్ట్రానికి నెలకు రూ.22 వేల కోట్ల ఆదాయం కావాలి**

**కానీ రూ.18,500 కోట్ల వరకు మాత్రమే వస్తోంది**

**ఇందులో రూ.6,500 కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే పోతున్నాయ్**

**మరో రూ.6,500 కోట్లు అప్పుల రీపేమెంట్‌కు కడుతున్నాం**

**మిగిలిన రూ.5,500 కోట్లతోనే సంక్షేమ పథకాలు అమలు చేయాలి**

**ఇబ్బంది ఉంది కాబట్టే ఒక్కో నెల ఒక్కో పథకానికి కోత తప్పడం లేదన్న సీఎం**

**స్ట్రెచర్ ఉందనుకునే నాయకులు స్ట్రెచర్ మీదకు వెళ్లారని వ్యాఖ్య**

**1,692 మంది అధ్యాపకులకు నియామక పత్రాల అందజేత**



హైదరాబాద్: రాష్ట్రానికి ప్రతినెలా రూ.22 వేల కోట్ల ఆదాయం అవసరమని, అంత ఉంటేనే సంక్షేమ పథకాలను ఓ మోస్తరుగా నడపగలమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇప్పుడొస్తున్న ఆదాయంలో ఉద్యోగుల వేతనాలు, అప్పులకే రూ.13 వేల కోట్లు పోతున్నాయన్నారు. ఆర్థిక పరిస్థితి క్యాన్సర్‌లా మారిందని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ఏం చేయాలో ఉద్యోగులు చెప్పాలని కోరారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన 1,292 మంది జూనియర్ కాలేజీ లెక్చరర్లు, 400 మంది పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపకులకు బుధవారం రవీంద్రభారతి వేదికగా ఆయన నియామక పత్రాలు

(మిగతా 2వ పేజీలో)



## టన్నెల్‌లో రోబోలతో రెస్క్యూ షురూ

**గంటకు వెయ్యి క్యూబిక్ మీటర్ల మట్టి, బురద తొలగింపునకు అవకాశం**

నాగర్‌కర్నూల్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాద స్థలం వద్ద మట్టి, శిథిలాలు, బురద తొలగింపునకు రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. బుధవారం ఉదయం అన్వి రోబోటిక్స్‌కు చెందిన నిపుణులు ఆటోమేటెడ్ స్లడ్జ్ రిమూవల్ రో బోను సొరంగం లోపలకు తీసుకెళ్లారు. రాళ్లను క్రష్ చేసి తొలగించేందుకు ఒక రోబో, మట్టిని తొలగించేందుకు మరో రోబో, బురదను తొలగించేందుకు ఒకటి చొప్పున మూడు రకాల రోబోల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నారు. ఆటో మేటెడ్ స్లడ్జ్ రిమూవల్ రోబో సొరంగంలో పను లు మొదలుపెట్టింది. పూర్తిగా ఉక్కుతో తయారైన ఈ రోబోట్ హైడ్రాలిక్ వ్యవస్థతో పనిచేస్తుంది. ఈ రోబోకు ముందుభాగంలో ఉన్న గ్రైండర్ సహాయంతో పెద్ద రాళ్లు, శిథిలాలను కట్ చేస్తూ ము క్కలుగా చేయడంతోపాటు బురదను వ్యాక్యూమ్ సక్కర్ ద్వారా తొలగించి నేరుగా కన్వేయర్ బెల్టుపై వేస్తుంది. గంటకు వెయ్యి క్యూబిక్ మీటర్ల మట్టి, బురదను తొలగిస్తుందని చెబుతున్నారు. ప్రమాద స్థలంలో

(మిగతా 2వ పేజీలో)

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి సభకు హాజరు**

**గవర్నర్ ప్రసంగం అనంతరం నందినగర్ నివాసానికి..**



హైదరాబాద్: బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బుధవారం ప్రారంభమైన అసెంబ్లీ సమా వేశాలకు హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు నంది నగర్‌లోని నివాసం నుంచి కేసీఆర్ అసెంబ్లీకి బయలు దేరారు. ఆయన వెంట పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి రాగా, ఇంటి వద్ద కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టి వాహనంపై గులా బీ పూలు చల్లారు. సభ ప్రారంభా నికి అరగంట ముందే అసెంబ్లీకి చేరుకున్న కేసీఆర్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలిలో ప్రతిపక్ష నేత ఎస్.మధుసూదనాచారి, హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగ తం పలికారు. గంగుల కమలాకర్, కేపీ వివేకానంద్, తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి కేసీఆర్‌కు పుష్ప గుచ్ఛాలు అందజేశారు. శాసనసభ లాబీలో తన కు కేటా యించిన చాంబర్‌లో అరగంట పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎ మ్మెల్సీలతో కేసీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన తమ్ముడి కుమారుడి వివాహానికి రావాల్సిందిగా కేసీఆర్‌ను ఆహ్వానిస్తూ శుభలేఖ అందజేశారు. అశ్వారా వుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ సమావే శాలు ఉదయం 11కి ప్రారంభం కాగా, 5 నిమిషాల ముందే పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేసీఆర్ సభలోకి వెళ్లారు. గవర్నర్ ప్రసంగం ముగిశాక అసెంబ్లీ నుంచి కేసీఆర్ తిరిగి నందినగర్ నివాసానికి వెళ్లిపోయారు.

### కేసీఆర్‌ను కలిసిన మంత్రి తుమ్మల

శాసనసభకు హాజరైన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయన యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. కేసీఆర్ కూడా మంత్రి తుమ్మల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



## ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా... ఇంతకింత శాస్తి జరుగుతుంది: కల్వకుంట్ల కవిత

స్ట్రెచర్ అని విర్రవీగితే స్ట్రెచర్ పైకి చేర్చారన్న రేవంత్ రెడ్డి

ఇంకా మారకపోతే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు

ఇటువంటి మాటలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్న కవిత



## కేటీఆర్‌పై కోడ్ ఉల్లంఘన కేసు కొట్టివేత




# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

**ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ శాస్త్రవేత్త గాదే మురళి మోహన్**















రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన జాతీయ సదస్సులో ముఖ్య అతిథి డీఆర్డీఓ శాస్త్ర వేత్త మురళి మోహన్ గాదె పాల్గొన్నారు. డిగ్రీల సంపాదన కంటే నైపుణ్యాలు మరియు ప్రతిభ యొక్క ప్రాముఖ్యతను , విద్యా రంగంలో దీర్ఘకాలిక విజయానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు అవసరమైన సామర్థ్యాల ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. మరియు విద్యా నైపుణ్యానికి మరియు సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలు పరిశీలిస్తూ, ఐటీ నుండి కృత్రిమ మేధస్సు , గ్రీన్ ఎనర్జీ మొదలగు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెడితే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఇబ్రహీం పట్నం శివారు లో గల సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగినజాతీయ స్థాయి సాంకేతిక సదస్సు లో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శేఖర్ బాబు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి. భగత్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేధస్సును ఇస్తాయని చెప్పారు మరియు వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో, ఆధారిత సోలార్ ట్రాకింగ్ సిస్టమ్ రోజంతా సూర్యుని కదలికను అనుసరించడానికి సౌర ఫలకాల స్థానాన్ని స్వయంచాలకంగా సర్దుబాటు చేయడం ద్వారా సౌర ఫలకాల సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది సూర్యరశ్మి తీవ్రతను గుర్తించడానికి మరియు గరిష్ట శక్తి శోషణ కోసం ప్యానెల్ కోణాన్ని సర్దుబాటు చేయడానికి ఆర్డునోయునో, లైట్ సెన్సార్లు మరియు సర్వో మోటార్లను ఉపయోగిస్తుంది. రియల్-టైమ్ క్లాక్ మాడ్యూల్ ఖచ్చితమైన ట్రాకింగ్‌ను నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగం నందు ప్రధానంగా ప్రాజెక్ట్ ఎక్స్పో నందు ప్రదర్శించిన రోబో లైన్ ఫాలోవర్,ల్యాండ్ స్లైడింగ్ అలారం సిస్టం,గో కార్టింగ్ విద్యార్థులందరినీ ఎంతగానో ఆకర్షించినాయి.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్ ప్రదర్శించడం జరిగింది.ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు ప్రాజెక్ట్ నందు,నేటి డిజిటల్ ప్రపంచంలో, భారీ మొత్తంలో డేటా ఉత్పత్తి అవుతుండటం వలన సమాచారాన్ని నిల్వ చేయడం, ఆర్కైవ్ చేయడం మరియు సంరక్షించడంలో సవాళ్లు ఎదురవుతాయి. సాంప్రదాయ నిల్వ పద్ధతులను ఉపయోగించడం ద్వారా డేటా యొక్క వేగవంతమైన పెరుగుదలను నిర్వహించలేకపోవచ్చు మరియు దాని దీర్ఘకాలిక భద్రతను నిర్ధారించలేకపోవచ్చు. దీనిని పరిష్కరించడానికి, వినూత్న పరిష్కారాలు ఉద్భవించాయి. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డా.వెంకటేశం మారగొని,డా.లక్ష్మీదేవి , ప్రొఫెసర్ నర్సింహ రెడ్డి,ఎచ్ వో డి లు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆదాయం పెరిగితేనే పథకాలు నడపగలం




అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.

**ప్రభుత్వం రొటేషన్ మాత్రమే చేస్తోంది..**

'ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.18 వేల కోట్ల నుంచి రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోంది. ఇందులో రూ.6,500 కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించాల్సి వస్తోంది. రూ.6,500 కోట్లు అప్పులు తిరిగి చెల్లించేందుకు కడుతున్నాం. మిగిలిన రూ.5 వేల కోట్ల నుంచి రూ.5.5 వేల కోట్లల్లోనే 25 నుంచి 30 సంక్షేమ పథకాలకు చెల్లించాలి. ఏ ప్రాజెక్టులు కట్టాలన్నా, ఏ అభివృద్ధి చేయాలన్నా ఈ నిధులే వాడుకోవాలి. ఈ ఇబ్బంది ఉంది కాబట్టే ఒక్కో నెలలో ఒక్కో పథకానికి చెల్లింపు పెండింగ్‌లో పెడుతున్నాం. మా ప్రభుత్వం రొటేషన్ చేసే పని మాత్రమే చేస్తోంది.

**గత సీఎం క్యాన్సర్ ఇచ్చిపోయాడు**

గత ముఖ్యమంత్రి రాష్ట్రానికి క్యాన్సర్ ఇచ్చి పోయాడు. దీన్ని నయం చేసే ప్రయత్నం చేస్తుంటే పది నెలలకే దిగిపొమ్మంటున్నారు. తల తాకట్టు పెట్టి ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి రోజు వేతనాలు ఇస్తున్నాం. ఉద్యోగులు విపక్షాల మాటలకు ప్రభావితం కావొద్దు. స్టేచర్ ఉందనుకునే నాయకులు స్ట్రెచ్చర్ మీదకు వెళ్ళారు. అక్కడి నుంచి మార్చురీకి కూడా నేను ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఇంటికి తీసుకెళ్లను. నా కాళ్లు, చేతులు బాగానే ఉన్నాయి. పనిచేసి జీవిస్తా..'అని సీఎం అన్నారు.

**అధ్యాపకులు భవిష్యత్తుకు బాటలు వేయాలి**

'ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకున్న వారిలో భావోద్వేగం కన్పిస్తోంది. పరీక్షలు రాసి 12 ఏళ్ళు నిరీక్షించారు. గత ప్రభుత్వంలో చిత్తశుద్ధి లేమి కాలయాపనకు కారణం. న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంపై నేను ప్రత్యేక శ్రద్ధ చూపా. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 57,946 ప్రభుత్వ నియామకాలు చేపట్టాం. దేశ చరిత్రలోనే ఇది ఎక్కడా లేదు. గత పాలకుల ఉద్యోగాలు తీసి వేయడం వల్లే ఇన్ని ఉద్యోగాలొచ్చాయి. తెలంగాణ భవిష్యత్‌కు అధ్యాపకులు బాటలు వేయాలి. అంకిత భావంతో పనిచేయాలి.

**ఒక్కో విద్యార్థికి ఏటా రూ.80 వేలు ఖర్చు చేస్తున్నాం..**

రాష్ట్ర విద్యారంగంలో ప్రమాణాలు పడిపోతున్నాయి. ప్రభు త్వ స్కూళ్ళల్లో ప్రవేశాలు ప్రతి ఏటా తగ్గుతున్నాయి. ఒక్కో విద్యార్థికి ఏటా రూ.80 వేలకు పైగా ఖర్చు చేస్తున్నాం. విద్యార్థులు ఎక్కువగా ప్రైవేటు స్కూళ్ళల్లో ఎందుకు చేరుతున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నిజానికి ప్రైవేటు కన్నా ప్రభుత్వ స్కూళ్ళలోనే నాణ్యమైన టీచర్లు ఉన్నారు. అయినా ప్రజలు ఎందుకు నమ్మడం లేదు? సర్కారీ స్కూళ్ళల్లో పోటీ తత్వం పెరగాలి. ఇందుకు తగ్గ ప్రణాళికలు రూపొందిస్తాం..'అని రేవంత్ చెప్పారు.

**ఇంజనీరింగ్‌లో నాణ్యత ఉండటం లేదు..**

'రాష్ట్రంలో ఏటా 1.10 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారు. ఇందులో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు. ప్రతి ఒక్కరూ కంప్యూటర్ కోర్సు కోసం ఆరాటపడుతున్నా, వారికి బేసిక్స్ కూడా ఉండటం లేదు. ఈ నేపథ్యంలో విద్యతో పాటు నైపుణ్యం పెంచడమే లక్ష్యంగా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడా రంగంలో వెనుకబాటును అధిగమించడమే లక్ష్యంగా క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేశాం..'అని సీఎం వివరించారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీఎస్ శాంతికుమారి, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య డైరెక్టర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో వీడియోలు... ఇద్దరి అరెస్టు



**కేసు వివరాలను వెల్లడించిన సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్**

**ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేసినట్లు వెల్లడి**

**పల్స్ టీవీ ఇంటర్వ్యూలో గుర్తు తెలియని వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడి**

**ఉద్దేశపూర్వకంగా ఈ వ్యాఖ్యలు చేయించినట్లు విచారణలో వెల్లడైందన్న అడిషనల్ సీపీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వీడియోల వ్యవహారంలో పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్ ద్వారా ముఖ్యమంత్రిని తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాశ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పల్స్ టీవీకి చెందిన ఒక రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారని, ఈ ఇంటర్వ్యూలో మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. పల్స్ టీవీ ఉద్దేశపూర్వకంగా అతనితో ఈ వ్యాఖ్యలు చేయించిందని విచారణలో తేలిందని వెల్లడించారు. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేసి టీవీ ఛానల్ సీఈవో, జర్నలిస్టు రేవతితో పాటు పల్స్ ఛానల్ ప్రతినిధి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు హార్డ్ డిస్కులు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉన్నట్లు అడిషనల్ సీపీ తెలిపరు.

## టన్నెల్‌లో రోబోలతో రెస్క్యూ షురూ

ఏఐ ఆధారిత రోబో సాయంతో తవ్వకాలు, మట్టి తొలగింపు చేపడుతుండగా, 100 మీటర్ల దూరం నుంచి రిమోట్ ఆపరేటింగ్ ద్వారా రోబోలను పర్యవేక్షించనున్నారు. సొరంగం ఇన్‌లెట్ వద్ద ఉండే మాస్టర్ రోబో మిగతా రోబోలతో కమ్యూనికేట్ చేస్తుంది. ఆల్‌ఇండియా రోబోటిక్ అసోసియేషన్ ఈ ఆపరేషన్‌కు సహకారం అందిస్తోంది. సొరంగంలో ప్రమాదం చోటుచేసుకున్న 13.85 కి.మీ. పాయింట్ వద్ద చివరి 20 మీటర్ల స్థలంలో సొరంగం పైకప్పు వదులుగా ఉండటంతో మళ్లీ కూలే అవకాశాలు ఉన్నాయని, అక్కడ పనిచేసే రెస్క్యూ బృందాలకు సైతం ప్రమాదకరమని జియోలాజికల్ సర్వే అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చివరి 20 మీటర్ల ప్రదేశంలో రోబోల ద్వారా రెస్క్యూ చేపడుతున్నారు. ప్రమాదస్థలంలో కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్ల మధ్య ట్రెంచ్ తవ్వకాలు జరుగుతున్నాయి. అక్కడే టీబీఎం మధ్య భాగంలో ఖాళీ ప్రదేశం ఉంటుంది. ఆ స్థలంలోనే మిగతా కార్మికులు ఉంటారని భావిస్తున్నారు. ఆ ప్రాంతమంతా పూర్తిగా మట్టి, శిథిలాలతో కూరుకుపోయి ఉంది. మట్టి, బురద, శిథిలాలను తొలగిస్తేనే కార్మికుల జాడ తెలిసే అవకాశముంది.

## కేటీఆర్‌పై కోడ్ ఉల్లంఘన కేసు కొట్టివేత

హైదరాబాద్, మార్చి 12 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌పై ముషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసును బుధవారం హైకోర్టు కొట్టేసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బాణసంచా కాల్చడంతోపాటు ప్రజలకు అసౌకర్యం కలిగించారంటూ అప్పటి ఎస్సై ఆర్ ప్రేమ్‌కుమార్ ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసును కొట్టివేయాలని ముఠా గోపాల్, కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపు న్యాయవాది టీవీ రమణరావు వాదనలు వినిపిస్తూ.. ఇది రాజకీయ ప్రేరేపిత కేసని పేర్కొన్నారు. పోలీసులు నమోదు చేసిన అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవని, సాక్షులంతా పోలీసులేనని, స్వతంత్ర సాక్షులు లేరని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. సాక్షులు ఇచ్చిన వాంగ్మూ లాలను పరిశీలిస్తే ముఠా గోపాల్, కేటీఆర్‌పై కేసును కొనసాగించేందుకు సరైన ఆధా రాలు లేవని పేర్కొన్నారు. అభియోగాలను నిరూపించే ఆధారాలు లేనందున కేసును కొట్టేస్తున్నట్టు ప్రకటించారు.

## ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా... ఇంతకింత శాస్తి జరుగుతుంది: కల్వకుంట్ల కవిత

**స్టేచర్ అని విర్రవీగితే స్ట్రెచర్ పైకి చేర్చారన్న రేవంత్ రెడ్డి**

**ఇంకా మారకపోతే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు**

**ఇటువంటి మాటలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్న కవిత**

తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉద్యమ నేత, ప్రజా నాయకుడు, గౌరవనీయులు అయిన కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అని కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. మానవత్వంలేని ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని కవిత హితవు పలికారు. ఇటువంటి దుశ్చర్యను తెలంగాణ సమాజం గమనిస్తోందని, సమయం వచ్చినప్పుడు మీకు ఇంతకింత శాస్తి జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వీడియోను కూడా కవిత పంచుకున్నారు. స్టేచర్ ఉందని విర్రవీగితే మిమ్మల్ని స్ట్రెచర్ మీదికి చేర్చారు... మీరు ఇంకా మార్చుకోకపోతే మార్చురీకి పోతారు అంటూ రేవంత్ రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే కేటీఆర్ కూడా స్పందించారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్... పిచ్చి కుక్క అంటూ ట్వీట్

**స్టేచర్ ఉందని విర్రవీగినవాళ్లనుస్ట్రెచర్ మీదకు పంపారన్న రేవంత్ రెడ్డి**

**ఇంకా ఇలాగే చేస్తే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు**

**ఈ పిచ్చి కుక్క అన్ని హద్దులు దాటేస్తోందంటూ కేటీఆర్ విమర్శలు**

మీకు మీరే స్టేచర్ ఉందనుకుంటే ఎట్లా? స్టేచర్ ఉందని విర్రవీగిన వాళ్లను స్ట్రెచర్ మీదకు పంపించారు, ఇలానే చేస్తే ఆ తర్వాత మార్చురీకి పోతారు అటూ సీఎం రేవంత్ రెడ్డి విపక్ష నేత కేసీఆర్ ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ వ్యాఖ్యల వీడియోను పంచుకున్న కేటీఆర్... ఈ పిచ్చి కుక్క సభ్యతకు సంబంధించిన అన్ని హద్దులను దాటేసింది అంటూ ఘాటుగా స్పందించారు. "నేను అతడి కుటుంబ సభ్యులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే... వీలైనంత త్వరగా అతడిని పిచ్చాసుపత్రికి తీసుకెళ్లండి. ఎందుకంటే అతడి పిచ్చి బాగా ముదిరిపోయింది... చివరికి తన చుట్టూ ఉన్నవాళ్లను కూడా కరవడం ప్రారంభిస్తాడు" అంటూ ట్వీట్ చేశారు.



## బీసీలకు రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.3 లక్షలు కాదు 10 లక్షలు ఇవ్వాలి

### బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ, మార్చి 12:- (వార్త మిర్రర్) కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, %జూ%బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్పష్టంగా ప్రకటించి, ఇప్పుడు వెనకడుగు వేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56 శాతం ఉన్నారని అధికారికంగా తేల్చిన దరిమిలా బీసీ జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, దోనేటి శేఖర్ పాల్గొన్నారు.

## టి యుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా మొగిలి నరసింహ (చంటి) ఏకగ్రీవంగా ఎన్నిక

### ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు వచ్చే వరకు శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తాం

### మొగిలి నరసింహ హామీ




ఎల్బీనగర్,12 మార్చి:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే- ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా దిల్సుఖ్నగర్ ప్రాంతానికి చెందిన (ఆంధ్ర జ్యోతి- ఏబీఎన్) సీనియర్ జర్నలిస్టు మొగిలి నరసింహ ( చంటి) ఏకగ్రీవ ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే -ఐజేయు ద్వితీయ మహాసభ అనంతరం మొహీనాబాద్ మండలం పరిధిలోని ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా కమిటీ కార్యవర్గంలో మొగిలి నరసింహను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రంగారెడ్డి జిల్లా కార్యవర్గానికి, పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు ఇండ్ల పట్టాలు రాని సీనియర్ జర్నలిస్టులకు ఇంటి జాగలు కేటాయించే వరకు నిస్వార్థంగా పోరాటం చేస్తానని చెప్పారు. పత్రికా విలేకరులు ఐకమత్యంగా ఉండే విధంగా చూస్తూ హక్కుల సాధన కోసం తనవంతు పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టుల సహకారంతో యూనియన్ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తానని నరసింహ హామీ ఇచ్చారు.



## అన్నప్రాసదానికి విరాళం అందజేత..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శ్రీ కంచి కామాక్షి అమ్మవారి దేవాలయము, శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం, బీహెచ్ఈఎల్ లో నిర్వహించిన శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయ పుష్కర బ్రహ్మోత్సవములు లో సహస్ర కలశ మహా కుంభాభిషేకములు పాల్గొన్న కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున కే కృష్ణమూర్తి చారి అన్న ప్రసాద వితరణ కొరకు 5116 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులనమకు అభినందనలు తెలిపారు మరియు బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## గుంతలు తీశారు పూడ్చడం మరిచారు.

### - తెరుచుకున్న మ్యాన్ హెూల్ పట్టించుకోని అధికారులు.

### - బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్.

మియాపూర్ వార్త మిర్రర్ : ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మక్త విలేజ్ లో గత కొన్ని రోజుల క్రితం త్రాగు నీటి పైపులైన్ మరమ్మతుల కోసం రెండు మూడు చోట్ల గుంతలు తీసి మరమ్మతులు చేశారు. మ్యాన్ హెూల్ గుంతలో వాహనదారులు పడకుండా ఉండేందుకు దానిపై సెంట్రింగ్ కట్టెలు అడ్డం పెట్టి మ్యాన్ హెూల్ మూతను పైన ఏర్పాటు చేశారు. దాన్నే పక్కాగా ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని స్థానికులు అంటున్నారు. పక్కనే పాఠశాల ఉండడంతో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ బస్సులు తిరుగుతుంటాయి. ఎవరైనా గుంతల్లో పడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. త్రాగు నీటి వృధాను అరికట్టారు. కానీ గుంతలపై మూత ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. గత కొన్నాళ్ళుగా ఈ విషయం అధికారుల దృష్టి కీ తీసుకెళ్లగా మూత తెచ్చి పెట్టారు. కానీ పకడ్బ%శీ%దిగా ఏర్పాటు చేయలేదు. అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం తో పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్త%శీ% చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యాన్ హెూల్స్ పై మూతలు ఏర్పాటు చేసి, సమస్య లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. లేదంటే ఉన్నతాధికారుల దృష్టి కీ తీసుకెళ్తామని బిజెపి సీనియర్ నేత గుండె గణేష్ ముదిరాజ్ హెచ్చరించారు.

# రిటైర్డ్ అటవీ శాఖ ఉద్యోగిని బెదిరించి రూ.46లక్షలు వసూలు

### ఇద్దరు నిందితుల అరెస్టు..రూ. 14లక్షలు, కారు, స్మార్ట్ ఫోన్, ప్రామిసరి నోట్లు స్వాధీనం

### డిఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ , మార్చి 12:-( వార్త మిర్రర్) విశ్రాంత అటవీ శాఖ ఉద్యోగి (69 సంవత్సరాలు)ని నాలుగేళ్లుగా బెదిరిస్తూ రూ.46లక్షలు వసూలు చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండలం గట్టుమీది తండాకు చెందిన ఆంగోతు గణేష్, కుర్ర శంకర్ లు విశ్రాంత ఉద్యోగి మద్యం మత్తులో ఉండగా వేరే మహిళను అతని వద్ద ఉంచి అసభ్యకర ఫోటోలు, వీడియోలు తీసి గత 4సంవత్సరాలుగా బెదిరిస్తూ సుమారు రూ. 46లక్షలు వసూలు చేశారని ఆయన తెలిపారు. వ్యవసాయంలో వచ్చే ఆదాయం సరిపోక కుటుంబ అవసరాలకు, విలాసాలకు సులభంగా డబ్బు సంపాదించాలని రాగడప బీట్ లో సెక్షన్ ఆఫీసర్ గా పని చేసే సమయంలో నిందితుడు పరిచయమయ్యాడన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం అదును చూసి ఫిబ్రవరి 11, 2022న సూర్యాపేటలో బాధితుడితో మద్యం సేవించి గుర్తు తెలియని మహిళను డబ్బు ఇస్తామని మహిళను బాధితుడి ఒడిలో పడుకో బెట్టి వీడియోలు, ఫోటోలు తీసి కుటుంబ సభ్యులకు చూపుతామని బెదిరిస్తూ 2022 సంవత్సరం నుండి 2024 వరకు సుమారు 19 ప్రామిసరీ నోట్లు రాయించుకుని అసలుకు వడ్డీ కలిపి 46లక్షలు వసూలు చేశారని తెలిపారు. బెదిరిస్తున్న విషయం తెలుసుకున్న గణేష్ భార్య ప్రమీల తనకు బంగారు నగలు కావాలని మళ్లీ బెదిరించి డబ్బులు తీసుకుని నగలు



చేయించాడని ఆయన తెలిపారు. అదేవిధంగా గణేష్ బావమరిది తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాకు చెందిన కుర్ర శంకర్ కూడ వీడియోలు, ఫోటోలతో బెదిరించి రూ. 2.55లక్షలు ఇవ్వగా బంగారం, ఎర్టిగా కారు కొన్నాడు. మళ్లీ ఫిబ్రవరి నెలలో రూ. 3లక్షలు ఇవ్వాలని లేకుంటే చంపుతానని బెదిరించాడని మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. పట్టణంలోని హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ వద్ద బుధవారం ఉదయం ఐదున్నర గంటలకు వాహనాలు తనిఖీలలో నిందితులు గణేష్, శంకర్ లు పారిపోతుండగా పట్టుకుని, ఎర్టిగా కారు, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులపై %అ%తిరుమలగిరి సాగర్, విజయపురి టౌన్, వాడపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని, రౌడీ షీట్ ఓపెన్ చేయనున్నట్టు తెలిపారు. కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ఎస్ఐలు హరీష్ రెడ్డీ, బి. రాంబాబు, పీసీలు బాలకృష్ణ, కళ్యాణ్, ఎండి. అక్బర్ పాషా, ఎం. రామకృష్ణలను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.



## నాగార్జున ఉన్నత పాఠశాలలో భద్రత అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రాయదుర్గం, జిల్లా: నాగార్జున ఉన్నత పాఠశాల పిల్లలకు అగ్నిమాపక సిబ్బంది వారిణ అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు ఇందులో విద్యార్థులను కలిసి మాట్లాడి. ప్రమాద హెచ్చరికలు, వాటిపై అవగాహన చేపట్టి వారికి ప్రతిది చక్కగా ఉదా -హరణలతో వివరించారు. సిలిండర్స్ తెచ్చి మంట ఏర్పాటు చేసి -దానిని ఎలా ఆర్పాలి. ఇలాంటి ప్రమాదాలు ఇంట్లో జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని చక్కగా వివరించారు . అన్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. పిల్లలు అడిగిన ప్రతి ప్రశ్నకు ఎంతో ఓర్పుతో ఫైర్ మెన్ కే. సూర్య ప్రకాష్, టి. శ్రీనివాస్ యాడవ్ లు దగ్గరుండి మరి వివరించారు . ఇలాంటి అనకాశం కల్పించి నందుకు స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే పాఠశాల కరస్పాండెంట్. కూడా ఇంతటి చక్కటి భరత్ కుమార్ కూడా తమ విద్యార్థులకు ఇలాటి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు భన్యవాదాలు తెలిపారు.



## మారగోని వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన,

### బండారు సుధాకర్ రెడ్డి- మిత్రబృందం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

పెద్ద అంబర్ %శ్రీ%పెట్ గండి చెరువు రోడ్డు నిధి కన్వెన్షన్ హాల్ లో మారగోని క్రాంతి కుమార్-తేజశ్రీ వివాహంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన, ప్రముఖ రియాల్టర్ బండారు సుధాకర్ రెడ్డి, పన్నాల వెంకటరెడ్డి, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, సుమన్ రెడ్డి, పవన్ రెడ్డి, తదితరులు వివాహ మహెూత్సవంలో పాల్గొన్నారు



## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టుల జీపీగా ప్రముఖ న్యాయవాది కోట రాంచంద్రారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,మార్చ్12:రాష్ట్ర ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం కుషాయిగూడ లోని జిల్లా కోర్టులో ఆయన ప్రభుత్వ జీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కోర్టులో పాతికేళ్ల సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పని చేసిన కోట రాంచంద్రారెడ్డి జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు పని చేశారు.ప్రభుత్వ ఇచ్చిన ఈ అవకాశానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మిర్యాలగూడ

మిర్యాలగూడ మార్చి 12:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీ నుండి స్పెషల్ గ్రేడ్ మారనుందని విశ్వసీయ ప్రజా ప్రతినిధి వర్గాల ద్వారా తెలిసింది. 1983లో మిర్యాలగూడ మేజర్ గ్రామపంచాయతి నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారింది. అనంతరం 2005లో గ్రేడ్ ఒన్ గా మారింది. అప్పటి జనాభా 1,05,000 ఉండే, ప్రస్తుతం పట్టణ జనాభా 1,30,000కు చేరింది. పట్టణ విస్తీర్ణం 17 చదరపు కిలో మీటర్లుండే నేడు 28 చదరపు కిలోమీటర్లకు చేరింది. జనాభా, విస్తీర్ణంకు అనుగుణంగా స్థాయి పెంచాల్సి ఉంది. స్పెషల్ గ్రేడ్ చేయాలనుకుంటున్నందున 1,50,000 నుంచి 2లక్షలు జనాభా ఉంటే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేసే అవకాశం ఉంది. అందుకు గాను పట్టణానికి గతంలో శివారు గ్రామాలు నందిపాడు, గణేష్ నగర్ ను పట్టణ పరిధిలోకి తీసుకున్నారు. వార్డులు 36 నుండి 48కు పెరిగాయి. మళ్లీ పట్టణాన్ని మరింత విస్తరించే ఆలోచనతో మిర్యాలగూడ మండలంలోని గూడూరు, అవంతిపురం, యాద్గారుపల్లి, వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం, అన్నపురెడ్డిగూడెం గ్రామ పంచాయతీలను మిర్యాలగూడ మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రత్తిపాదన ఉన్నట్టు తెలిసింది. దీంతో జనాభా రెండు లక్షల వరకు చేరుకునే అవకాశం, విస్తీర్ణం 40 చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. అదే విధంగా ఐదు గ్రామాలు విలీనమైతే వార్డులు 48 నుండి 54కు పెరిగే అవకాశం ఉంది.



## అక్రమ పిరమిడ్ కట్టడాన్ని కూల్చి, అన్యమత ప్రచారాన్ని నిలుపివేయాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న అక్రమ పిరమిడ్ కట్టడాన్ని కూల్చివేయాలని, గ్రామ శివారులో ఓ గుడిసె లో చేస్తున్న అన్యమత ప్రచారాన్ని నిలిపివేయాలని కోరుతూ హిందూ చైతన్య వేదిక, ఆలయాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి వేణుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిరమిడ్ ముసుగులో హిందూ సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు భిన్నంగా అన్యమత ప్రచారం చేస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా విగ్రహారాధన చేయకూడదని, కుటుంబంలో ఎవరైనా వ్యక్తులు మరణిస్తే పితృ కర్మలు సైతం మానివేయాలని, అన్యమతస్తులు మత మార్పిడిలు ప్రోత్సహించడం వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక, ఆలయాల పరిరక్షణ కమిటీ సభ్యులు క్యాషనూరి మఠం జగదీశ్వర్, బూస గంగ మల్లయ్య, సద్ది మహిపాల్, బేతి సత్యనారాయణ, దేశ వేని శ్రీనివాస్,శివనీతి కిష్టయ్య, పాలడుగు లింగారెడ్డి, రామన్న ,కొల్ల కృష్ణారెడ్డి, వట్టిమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తైబజార్ రద్దు చేయాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 12

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రోడ్ల వెంబడ చిన్నచిన్న వ్యాపారం కూరగాయలు పండ్లు వివిధ రకాల వస్తువులను పెట్టుకొని ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఎండనక వాననక దానిపై ఆధారపడి జీవిస్తున్న రైతులు వ్యాపారులు జీవన సాగిస్తున్నారు తై బజార్ అనేది విరిపై ఇబ్బందుల గురిచేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. జగిత్యాల లో తైబజార్ ను గతం లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తై బజార్ తీసేయడం జరిగింది. అదే విధంగా రాయికల్ లో కూడా తై బజార్ రద్దు చేయాలని కమిషనర్ మనోహర్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి, నియోజకవర్గ యూత్ కోఆర్డినేటర్ కొయ్యడి మహిపాల్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, బత్తిని భూమయ్య, షాకీర్, కడకుంట్ల నరేష్, బత్తిని నాగరాజ్, రాకేష్ నాయక్, బొమ్మ కంటే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఏప్రిల్ 4న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ జనుగుర్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రియ రైతుల సమ్మేళనము

## ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

శంకర్‌పల్లి: మార్చ్: 12 :(వార్త మిర్రర్)

శంకర్‌పల్లిలో ఏప్రిల్ 4న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ జనుగుర్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రియ రైతుల సమ్మేళన కార్యక్రమం జరగనుందనిభారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కోశాధికారి మాణిక్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని అతిథి గృహంలో రైతు సమ్మేళన కార్యక్రమం కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయదారుడికి గౌరవం, ప్రజలందరికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో దేశమంతటా, మన రాష్ట్రమంతటా మన జిల్లాలో కూడా ప్రయత్నం జరుగుతున్నదని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు (పెస్టిసైడ్లు) విచక్షణా రహితంగా వాడటం వలన భూమి కలుషితమై పోయింది. కొన్ని చోట్ల భూమి బంజరుగా మారుతున్నది. పంట దిగుబడి కొరకు ఇంకా ఎక్కువ ఎరువులు (యూరియా.డి.ఏ.పి.ల వంటివి) వాడవలసి వస్తోంది. అయినప్పటికీ పంట దిగుబడి పెరగటం లేదనేది అందరి రైతులకు వస్తున్న అనుభవం.భూమి సుపోషణభూమిని సారవంతము చేయటం నేటి ఆవశ్యకతమన భారతీయ ఆవు పేడలో, ఆవు మూత్రంలో భూమిని సారవంతము చేసే కోట్లాది జీవాణువులు ఉన్నాయనేది జగమెరిగిన సత్యం, కానీ మనం మర్చిపోయాం. 50, 60 యేండ్లగా అలవాటు తప్పింది. గ్రామాలలో దేశీయ ఆవులు తగ్గిపోయాయి. కొన్ని గ్రామాలలో అయితే 1.2 ఆవులు కూడాలేకుండా పోయాయి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు మంచి పంట పండుతోంది. కొద్ది ప్రయత్నం వల్ల సరియైన ధర కూడా లభిస్తోంది.మెదక్ జిల్లాలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల ప్రయత్నం వలన 650 మంది రైతులు రసాయన ఎరువులు వదిలి. భారతీయ గో ఆధారిత వ్యవసాయం ప్రారంభించారు. ఒక వెయ్యి మంది రైతుల సమ్మేళనం



జరిగిన విషయం. ఉపరాష్ట్రపతి జగదీవిధనకర్ పాల్గొని, రైతులందరినీ అభినందించిన విషయం మనందరికీ తెలిసినదే.మన తర్వాతి తరాలకు అందించవలసిన అసలైన ఆస్తి ఆరోగ్యం. కాబట్టి అటువంటి ఆరోగ్యాన్నిచ్చే సేంద్రీయ వ్యవసాయం చేసే విధంగా అందరమూ ప్రయత్నము చేద్దామన్నారు. అందుకు మీరు కూడా మన పొలంలో ఆరెకరమో, ఒక ఎకరమో వ్యవసాయం ప్రకృతి లేదా సేంద్రియ ఇ్యవసాయం ప్రారంభించమని కోరుతున్నాము. ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయం చేయుటకు కావలసిన శిక్షణను, సలహాలను జనుగుర్తి శంకరపల్లి, కులకచర్ల, పరిగి, వికారాబాద్ కేంద్రములుగా రైతులు, శాస్త్రవేత్తలు యిప్పును న్నారు. సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా రైతు పండించిన పంటకు రేటు లేని కారణంగా రోడ్డు మీదే వదిలిపెట్టాల్సిన అవసరం ఉండదు. సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పంటలకు మార్కెట్ సహకారం ఈజివిఎఫ్ రైతులకు అందిస్తుంది. కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి డిఐజి రిటైర్డ్ ఇండియన్ కోస్ట్ గాడ్, మాణిక్య రెడ్డి వ్యాపారస్తులు, నాగిరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, బచ్చు రామ్మోహన్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, భస్వరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, నితిన్, వంశీ పాల్గొన్నారు.

# యాదవుల హక్కుల సాధనకై పోరాడదాం

## యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 12

అత్యధిక జనాభా ఉన్న కులాలలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులకు జనాభా దామాషా ప్రకారం యాదవులకు న్యాయంగా దక్కాల్సిన ప్రాధాన్యత దక్కడం లేదని, యాదవ హక్కులు సాధించుకునే వరకు అందరం ఏకమై పోరాడదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య- ఉప్పుమడుగు గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా యాదవుల సమస్యల పరిష్కారం, సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం, యాదవ హక్కుల సాధన గురించి చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.అనంతరం అయోధ్య ఉప్పుమడుగు గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 50 మంది సభ్యత్వం తీసుకోగ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదవనేని రాజలింగం యాదవ్, మండల ఇంచార్జిలు గంగవేణి కొమురయ్య యాదవ్, తాలూక రాజేష్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన



జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో..యాదవ సంఘ సభ్యులుఒర్రె మల్లేశం యాదవ్, కాసవేణి మహేష్ యాదవ్, తాలూకా రాజేశం యాదవ్, గంగన్న యాదవ్, భూపతి రాజేందర్ యాదవ్, ఒర్రె రమేష్ యాదవ్, దుగ్గిళ్ల కుమార్ యాదవ్, సుమలత యాదవ్, జల యాదవ్, నర్సు యాదవ్, జమున యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

# భూ కబ్జాదారుల పై చర్యలు వెంటనే తీసుకోవాలి.

## - జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్

కల్వకుర్తి మార్చ్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం రెడ్యా తండాలో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పై గతంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ఫిర్యాదు మేరకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా రావడం జరిగింది.రెడ్యా తండా లో సర్వేనెంబర్ 186 లో ప్రభుత్వ భూమి 109.34 ఎకరాలు భూమి ఉండగా 40,50 ఎకరాల భూమికి తోడు వ్యవసాయం చేసుకునే రైతులకు కాకుండా భూ కబ్జాదారులు అధికారులు అండదండలతో 2013 లో వ్యవసాయం చేసే వారికి కాకుండా దళారులకు పట్టాలు చేయడం జరిగిందని, ఇక్కడ ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని మా సంస్కృతిని సంప్రదాయాన్ని ఆచార వ్యవహారాలను దృష్టిలో ఉంచుకొని నాకు న్యాయం చేయాలని ఎస్టి కమిషన్ సభ్యుల తో అన్నారు. ఈ సందర్భంగా ఎస్టి కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ... గత 100 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతుల భూములను దళారులు తమ పేరు పై అధికారుల అండతో పట్టాలు చేసుకోవడం సమంజసం కాదని గిరిజనులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని పొలం సేద్యం చేసేది ఒకరైతే పట్టాలు మరొకరి పై ఉండడమేందని, రాజ్యాంగమే చెబుతుంది మూడు సంవత్సరాలు వ్యవసాయం చేసిన వారిదే భూమి అని అలాంటివి వంద సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న భూమి వారికి పేరు



ఉండాల్సిందేనని ఆయన అన్నారు. భూమిలేని పేదవారికి ప్రభుత్వం అసైన్ భూములు ఇచ్చింది. అలాంటి భూములను కబ్జాదారులు గిరిజనులను మోసం చేసి లాక్కోవడం తప్పని, గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, సెక సెక్రటేరియనట్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో, ఆర్డీవో, రమేష్ నాయక్, జిల్లా కౌన్సిల్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి, మెంబర్ ఊర్కొండ మండల అధ్యక్షు రాజేందర్ గౌడ్, ఓర్సు ఆంజనేయులు, సందీప్, రైతులు,బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో బంగారం దొంగలను పట్టుకున్న పోలీసులు

**మీనాక్షి ప్లాజాలో దొంగతనం చేసిన ముగ్గురు దొంగలకు రిమాండ్**

**దొంగల నుండి 20 తులాల బంగారం బిస్కెట్ ఇనుపరాడు స్కూటీ స్వాధీనం**

**సిసి ఫుటేజ్ ఆధారంగా రెండోసారి రెక్కీ నిర్వహిస్తున్న దొంగలను పట్టుకున్న పోలీసులు**

**దేవరకొండ పోలీసులు సిఐ ఎస్ఐలను సిబ్బందిని అభినందించిన ఏ ఎస్ పి మౌనిక**

దేవరకొండ మార్చి 12 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో సంచలనం సృష్టించిన మీనాక్షి ప్లాజాలో దొంగతనం చేసిన దొంగలను చాకచక్యంగా పట్టుకున్న దేవరకొండ పోలీసులను అభినందించిన ఏ ఎస్ పి మౌనిక. దేవరకొండ పట్టణంలో ని స్థానిక తాటికోల్ ఎక్స్ రోడ్ లో గల మీనాక్షి ప్లాజాలో గత నెల ఫిబ్రవరి 19 న శీలా వాసు ఇంట్లో దొంగతనం చేసిన దొంగలను పట్టుకున్న సందర్భంగా విలేకరుల సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ హైదరాబాద్ టోలిచౌకి కి చెందిన ఎస్కే అబ్దుల్ జాఫర్ ఎండి మోసిన్ హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఎస్కే మహమ్మద్ రఫీ లు ఫిబ్రవరి 19న శీలవాసు ఇంట్లో రెక్కీ నిర్వహించి 21 తులాల బంగారం దోచుకెళ్లారని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఆ దర్యాప్తులో భాగంగా హైదరాబాద్ చెందిన ముగ్గురు వ్యక్తులు దేవరకొండ పట్టణంలో మొదటి దొంగతనం చేసి కొద్ది కాలం ముందుకే మరల దేవరకొండలో స్కూటీపై తిరుగుతూ అనుమానాస్పదంగా ఉండటంతో బీసీ ఫుటేజుల ఆధారంగా వారిని ఎంతో చాకచక్యంగా దేవరకొండ పోలీసులు పట్టుకున్నారని పట్టుకున్న వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆమె తెలిపారు. పట్టుకున్న వారి వద్ద 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలియజేశారు. పట్టుబడిన వారిలో షేక్ మహమ్మద్ జాఫర్ మీద 70 పైగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో దొంగతనాల కేసులు ఉన్నాయని అదేవిధంగా దొంగతనాలు కేసులో కూడా జాఫర్ చంచల్గూడా చర్లపల్లి జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి వచ్చారని నిందితుడు జాఫర్ 2021 సంవత్సరంలో చివరగా దొంగతనం చేసి గోల్కొండ పోలీస్ స్టేషన్లో రిమాండ్ అయి మరల జైలుకు వెళ్లారని ఆమె తెలియజేశారు. అంతేకాకుండా మిగిలిన ఇద్దరు దొంగలు సాయంతో కొద్దిరోజులు అనంతరం మళ్లీ దొంగతనాలు మొదలుపెట్టారని ఆమె తెలిపారు. వ్యసనాలకు అలవాటు పడి మరల దొంగతనాలు మొదలుపెట్టడంలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో ఐదు తూలాల బంగారం, అంతేకాకుండా విశాఖపట్నంలో తులంనర బంగారం దొంగతనం చేశారని అంతేకాకుండా దేవరకొండ పట్టణంలో దొంగిలించిన బంగారం తో సహా 30 తులాల బంగారాన్ని గోల్డ్




బిస్కెట్ గా మార్చేశారని మరల పక్క సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దేవరకొండలో వ్యక్తి నిర్వహిస్తున్న వారిని సీఐ నరసింహులు వారి బృందంతో పట్టుకున్నారని ఆమె తెలిపారు.ఈ దొంగతనంలో ఐరన్ రాడ్ 20 తులాల గోల్డ్ ను రికవరీ చేశామని వారు తెలిపారు. బంగారం రికవరీ చేసిన వారిలో దేవరకొండ కు చెందిన శీలా వాసు 13.5 తులాలు, కర్నూల్ దొంగిలించిన ఐదు తులాలు, విశాఖపట్నంలో 1.5 బంగారాన్ని రికవరీ చేసి వారికి అందజేస్తున్నట్లు వారు తెలిపారు. దేవరకొండ పట్టణంలో వరుస దొంగతనాలతో పట్టణంలోని ప్రజలు ఆందోళన చెందుతున్న సమయంలో దొంగతనాలు సవాల్ గా తీసుకున్న దేవరకొండ సిఐ నరసింహులు రెండూ బృందాలుగా ఏర్పడి మీనాక్షి ప్లాజాలో దొంగతనం కేసును చేదించారని ఈ చేధనలో దేవరకొండ ఎస్సైలు నారాయణరెడ్డి అజ్మీరా రమేష్ రువ్వ కోటేష్ లు కానిస్టేబుల్ హేమానాయ క్ పోలే తిరుపతి ఎస్.కె చాంద్ పాషా ఎస్కే ఇమ్రాన్ కే సతీష్ రైటర్ రాజారామ్ అంజి యాదయ్య సోమ్లా నాయక్ హొంగార్డు సింహాద్రి దొంగలను పట్టుకోవడంలో మెరుగైన ప్రతిభను కనబరిచరని దొంగలను పట్టుకున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి శాఖపరమైన రివార్డులు ఏఎస్పీ మౌనిక అందించారు.



# నూతన విద్యుత్ డివిజన్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస చారి

మిర్యాలగూడ మార్చి 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తామని బుధవారం మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీనివాసచారి అన్నారు. యాదాద్రి భువనగిరి విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో డిఇ పని చేసి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తాను జహీరాబాద్, గజ్వెల్ ఏడిఇగా, అనంతరం హైదరాబాద్ లో, అనంతరం యాదాద్రిలో పనిచేసి రైతులకు మెరుగైన విద్యుత్ అందించానని ఆయన అన్నారు. మిర్యాలగూడ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతమైన బోరు మోటార్లు, ఎత్తిపోతల పధకాలకు 18 గంటలు విద్యుత్అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట కార్యాలయం సూపరింటెండెంట్ కోట విజయ్ కుమార్ ఉన్నారు. అతి తక్కువ కాలంలో డివిజనల్ ఇంజనీర్లు బదిలీ కావడం గమనార్హం.

# అతి చిన్న వరల్డ్ కప్ తయారు చేసిన నాగేందర్



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 12

జగిత్యాల రాయికల్ మండలంలోని సింగ రావుపేట్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు ఇల్లెందుల నాగేందర్ 10 మిల్లి గ్రాముల బంగారము 300 మిల్లి గ్రాముల వెండి లతో అతి చిన్న వరల్డ్ కప్ తయారుచేశారు. ప్రత్యేక సందర్భాలలో నాగేందర్ సూక్ష్మ వస్తువులు తయారు చేస్తుండగా ఇప్పటివరకు అనేక సూక్ష్మ వస్తువులను తయారు చేశారు. వరల్డ్ కప్ సందర్భంగా అతి తక్కువ ఖర్చుతో తయారుచేసిన వరల్డ్ కప్ పలువురుని ఆకట్టుకుంది.



# అగ్నికి ఆహుతైన గోశాల పశుగ్రాసం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)మార్చి 12

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాలయం కు అతి సమీపంలో ఉన్న ఆవుల పోషణ నిమిత్తం దాతలు అందజేసిన పశుగ్రాసం (గడ్డి కట్టలు) ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగి అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని శివసేవకులు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పశుగ్రాసాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో మరిన్ని అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అగ్నిమాపక శకటం అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.




# గంజాయి, మాదక ద్రవ్యాలపై గట్టి నిఘా పెడతాం

మిర్యాలగూడ మార్చి 12:-( వార్త మిర్రర్ ) మిర్యాలగూడ పట్టణంలో గంజాయి, మాదక ద్రవ్యాలను అదుపు చేసేందుకు గట్టి నిఘా పెడ్తానని ఒన్ టౌన్ నూతన ఇన్స్పెక్టర్ ఎం.మోతీరామ్ బుధవారం విలేఖరులతో అన్నారు. గంజాయి ఎక్కువగా మిర్యాలగూడ ప్రాంతానికి వస్తున్నదని ప్రస్తుతం అదుపులో ఉన్న గట్టి నిఘా పెడ్తానని ఆయన అన్నారు. అదేవిధంగా ఒన్ టౌన్ పరిధిలోని చర్చి రోడ్డు, రాజీవ్ చౌక్ నుండి ఈదూలగూడ వరకు ట్రాఫిక్ నియంత్రిస్తామని ఆయన అన్నారు. సబ్ కలెక్టరేట్ ముందు ట్రాఫిక్ జాం కాకుండా చూస్తామని ఆయన అన్నారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలు మెరుగు పరుస్తామని దొంగ తనాలు నివారిస్తామని ఆయన అన్నారు.



# మహిళా ఎస్ఐ, కానిస్టేబుల్స్ ను సన్మానించిన వాసవి క్లబ్

మిర్యాలగూడ , మార్చి 12:- (వార్త మిర్రర్) వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ మంచుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఎస్ఐ గోపమ్మ, కానిస్టేబుల్స్ పోలీసు మహిళలకు, వాసవీ క్లబ్ మహిళలకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ రంగా శ్రీనివాస్, కోశాదికారి ఇడుకుళ్ళ శ్రీనీవాస్, ఐపీసీ మీరియాల శత్రయ, ఆర్సి. వెచ్చా సతీష్, ఆర్ఎస్ లకుమారపు రమేష్, జోన్ చైర్మన్ రేపాల శ్రీనివాస్, మందలపు శ్రీనివాస్, ఓరుగంటి శేఖర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగుబండి జనాభా యీ, సిహెచ్ .శ్రీనివాస్, డి.చంద్ర శేఖర్ , ఇతర వాసవీ క్లబ్ గ్రేటర్ సభ్యులు,

# స్త్రీలను గౌరవించడం బడి నుంచే ప్రారంభం కావాలి... మంత్రి సీతక్క

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 12....."స్త్రీలను గౌరవించడం అనేది అమ్మ ఒడి, చదువుకునే బడి" నుండే ప్రారంభం కావాలని తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క వ్యాఖ్యానించారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా, మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం చేసిన "ప్రమోటింగ్ విమెన్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ, ఫాస్టరింగ్ ఎంపవర్‌మెంట్" అనే ఒక రోజు జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. కాశీం అధ్యక్షత వహించారు. విద్యార్థులు కేవలం విద్యారంగంలో మాత్రమే కాకుండా సామాజికార్థిక, రాజకీయ రంగాలలో క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. నిరంతరం సమాజం కోసం పాటు పడాలనే లక్ష్యమే వ్యక్తులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని, తాను అదే నమ్ముతానని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ మగవారితో పోలిస్తే మహిళలకు విజయాన్ని సాధించడంలో అనేక ఆటంకాలు వస్తాయని, వాటిని ఛాలెంజ్‌గా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. తాను ఒక మహిళగా అన్ని బాధ్యతలు నెరవేరుస్తూనే, అనేక విజయాలు అందుకున్నాని అన్నారు. మహిళలకు కుటుంబాల అండ లభిస్తే ఎంతటి లక్ష్యాన్నైనా సాధిస్తారని అన్నారు. మరొక గౌరవ అతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎం. కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ వినడం, రాయడం, మాట్లాడటం అనే నైపుణ్యాలను అలవర్చుకొని, విద్య, ఉపాధి రంగాలలో కృషి చేయాలని సూచించారు. ఓయూ విద్యార్థుల కోసం సాధ్యమైనన్ని సదుపాయాలు కల్పించడం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొ. శ్రీరాం వెంకటేశ్, ఓయూ ఆర్ట్స్ డీన్




ప్రొ. సయిదా తలత్ సుల్తానా, సామాజిక శాస్త్రాల డీన్ ప్రొ. సి. అరుణ జ్యోతి, ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ ఓయూ డైరెక్టర్ ప్రొ. సుధాకర్ రెడ్డి, సైబర్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ టి. తంగెళ్ల ప్రవీణ్ కుమార్, సెలబ్రిటీ గెస్ట్‌గా ప్రముఖ జానపద గాయని దాస లక్ష్మీ, యూజిసి డీన్ ప్రొ. బి. లావణ్య, విమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కన్వీనర్ ప్రొ. వి. శ్రీలత, చైర్ పర్సన్ డా. సి. ఎస్ స్వాతి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కొండా నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ (హాస్టల్స్) డా. బాలు నాయక్, ప్రొఫెసర్స్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పిజీ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యాకు 30% శాతం నిధులు కేటాయించాలి


## ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ లక్ష్మణ్ నాయక్

కొండ మల్లేపల్లి మార్చి 12 వార్త మిర్రర్ :విడుదల కానీ స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు, రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి అని ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు.కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలి కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో ఉందని ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల రోడ్లపాలైనారని ప్రభుత్వం పై విమర్శించారు. గత 10 యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపు చూపింది, ఇప్పటివరకు 8300,కోట్లు పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల, చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వ అధికారంలో వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న విద్యార్థుల స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని కనీసం ప్రకటన చేసిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్య శాఖ మంత్రిని



కూడా ఇప్పటి వరకు నియమిం చలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఎమ్మెల్యే ఎంపీ లను అడ్డుకుంటమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో మందుబాబులకు అబ్కారీ శాఖకు మంత్రి వుంటాడు కానీ విద్యార్థులకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం అనేది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ నాయకులూ జోనలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్ సాయి రామ్ శరత్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం




వార్త మిర్రర్, రంగారెడ్డి జిల్లా : తుర్కయంజాల్ ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన విశాలాంధ్ర దినపత్రిక రిపోర్టర్ సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రిపోర్టర్ సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబానికి రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. తుర్కయంజాల్ లోని నివాసంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను లక్ష్మారెడ్డి పరామర్శించారు.తాము ఉన్నామని వారికి కుటుంబానికి భరోసా కల్పించారు. ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు కొత్త కురుమ శివకుమార్, మున్సిపల్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ,టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి మర్రి మహేందర్ రెడ్డి , కంబాలపల్లి ధన్ రాజ్, మర్రి సామ భీంరెడ్డి, నారని శేఖర్ గౌడ్, బొగ్గు శ్రీను, గుడ్ల అర్జున్,





బీజేపీ నాయకులు కందాల బలదేవ రెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.





# ఘనంగా గోల్లూరి బుగ్గ రాములు 20 వ వర్ధంతి

## గోల్లూరి బుగ్గ రాములు కు ఘనంగా నివాళులర్పించిన లక్ష్మీ తనిష్క- లక్ష్మీ ఐయుక్త

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ( గణేష్ సాగర్)

హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో కీ"శే గోల్లూరి బుగ్గ రాములు 20 వ వర్ధంతి సందర్భంగా, భారతీయ చైర్మన్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు,డాక్టర్ రమేష్ సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్,తన కుటుంబ సభ్యులతోలిసి, గోల్లూరి బుగ్గ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా భారతీయం చైర్మన్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు, డాక్టర్ రమేష్ సాగర్ మాట్లాడుతూ మా తండ్రి చనిపోయి 20 సంవత్సరాలు గడిచిన,తను ఎన్నో నూతన వ్యాపారాలు సృష్టించి, ఎంతో మందికి జీవన ఉపాధి కల్పించిన మహనీయుడు అని కొనియాడారు, మా నాన్న సేవలని గుర్తించుకొని, సంతోషపడుతున్నాను అని అన్నారు. నా గ్రామ ప్రజలకు నా వంతుగా మా నాన్న జ్ఞాపకార్థం సమస్తాన్ గ్రామ ప్రజలకు ఏ విషయంలోనైనా ప్రజలకు అండగా ఉంటానన తెలిపారు,



# మీ పాత కారు అమ్మేస్తున్నారా?

# మంచి ధర రావాలంటే ఈ ట్రిక్స్ మీ కోసం

%ూవఏశీఅం ఝఅం ఝుతీం%: ఎవరైనా పాత కారును అమ్ముతున్నారంటే మంచి ధర రావాలనే చూస్తారు. అలాగే కొనేవారు కూడా తక్కువ ధరల్లో సెకండ్ హ్యాండ్ కారు దొరలని కోరుకుంటారు. అయితే మీరు మీ పాత కారును అమ్ముతుంటే.. అదికూడా మంచి ధర రావాలంటే కొన్ని ట్రిక్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తే పాతకారుకు మంచి ధర వస్తుంది.. మీరు కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధర రావాలంటే కొన్ని ట్రిక్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తే మంచి ధర పొందవచ్చంటున్నారు టెక్ నిపుణులు. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది పాతదని, ఇంజిన్ పనిచేయడం లేదని, సమస్యలున్నాయని చెప్పడం తరచుగా వింటుంటాము.మీడియా నివేదికల ప్రకారం.. దేశంలో సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెట్రో ధరలు నిరంతరం పెరగడమే ఇందుకు కారణం. మీరు కూడా మీ కారును విక్రయించాలనుకుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా మీరు కారుకు మంచి ధరను పొందవచ్చు.మీ కారును కండీషన్‌గా ఉంచుకుంటే ఎవరికైనా విక్రయించవచ్చు. డీలర్‌కు విక్రయించవచ్చు లేదా డీలర్‌షిప్‌కు తిరిగి ఇవ్వవచ్చు. కారు రూపురేఖలతోనే ఫస్ట్ ఇంప్రెషన్ ఏర్పడింది. కారు రూపాన్ని చూడటం ద్వారా ఒక నమ్మకం ఏర్పడుతుంది. దాని ఆధారంగా అతను దానిని కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటాడు. అందువల్ల మీరు మీ కారు లోపలి, వెలుపలి భాగాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. దీనితో మీరు మీ కారును అమ్మడం ద్వారా మంచి డబ్బు పొందవచ్చు.



# మాజీ కార్పొరేషన్ చైర్మన్

# పల్లె రవికుమార్ గౌడ్ ను పరామర్శించిన

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

ఎల్బీనగర్ పల్లె రవికుమార్ గౌడ్ నివాసంలో కాలుకు తీవ్ర గాయమై బెడ్ రెస్ట్ లో ఉన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ను పరామర్శించిన, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడిసిన్ వాడి త్వరగా కోలుకోవాలని కోరారు, వచ్చే నెలలో పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొనేలా బిఆర్ఎస్ పార్టీ నిర్వహించవే గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అధికార ప్రతినిధి కర్నే అరవింద్, నీళ్ల లింగస్వామి గౌడ్, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రామాజీపేట లో పీడీఎస్ బియ్యం స్వాదీనం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలము రామాజీపేట్ గ్రామం లో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిలువచేసిన పీడీఎస్ బియ్యం దాదాపు 24 బస్తాలు 12 క్వింటాల్ స్వాదీనం చేసుకోవడం జరిగింది. స్థానిక డీలర్ కు అప్పగించ నైనది. సివిల్ సప్లై డిటి వరప్రసాద్ ఎఫ్ ఐ రాజేంద్ర ప్రసాద్ ఆర్ ఐ పద్మయ లు పాల్గొన్నారు.



# రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన..

## సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 12 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తాటి రామచంద్రం జ్ఞాపకార్థం, సేవాసమితి చైర్మన్ తాటి వెంకటేశం చేతుల మీదుగా చలివేంద్రంని ప్రారంభించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఎండలు విపరీతంగా కొడుతున్న సందర్భంగా ప్రయాణికులకు దాహంతో ఇబ్బందులు పడవద్దు ని చలివేంద్రంఏర్పాటు చేశామని అన్నారు. తాటి రామచంద్రం చేసిన సేవలు కొనసాగిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సంజయ్ బాబు,మొదుగల రమేష్ గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, ఎస్ కె జానీ బాబు, సామకూర యాదయ్య, ఉదరి నరసింహ, పస్తం గంగ రాములు తదితరులు పాల్గొన్నారు..

# మీ క్రెడిట్ కార్డు బిల్లు సరిగ్గా

# కట్టినా క్రెడిట్ స్కోర్ తగ్గుతుందా? కారణాలు ఇవే!

చాలా సార్లు, బిల్లులు సకాలంలో చెల్లించినప్పటి, క్రెడిట్ స్కోరు పడిపోతుంది. ఇది ఎందుకు జరుగుతుందో అర్థం కాదు. సకాలంలో చెల్లింపులు చేసినప్పటికీ మీ క్రెడిట్ స్కోరు పడిపోవడానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉంటాయి. ఆ కారణాలు ఏంటో తెలుసుకుందాం..మీ క్రెడిట్ స్కోరు తరచుగా క్రెడిట్ వినియోగ నిష్పత్తి ద్వారా ప్రభావితమవుతుంది. మీరు సకాలంలో క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించినప్పటికీ క్రెడిట్ స్కోర్ పడిపోతుంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందన్న అనుమానం కూడా వస్తుంటుంది. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. ఈ క్రెడిట్ వినియోగ నిష్పత్తి మీకు అందుబాటులో ఉన్న మొత్తం క్రెడిట్‌లో మీరు ఎంత ఉపయోగిస్తున్నారో చూపిస్తుంది. దీనిని 30% లోపు ఉంచాలి. మీరు మీ క్రెడిట్ కార్డ్ లిమిట్ మొత్తాన్ని ఉపయోగిస్తున్నా లేదా భారీ బకాయిలను మోస్తున్నా, మీరు ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారని బ్యాంకులకు తెలిసిపోతుంది. తద్వారా మీ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.మీ క్రెడిట్ స్కోరు తరచుగా క్రెడిట్ వినియోగ నిష్పత్తి ద్వారా ప్రభావితమవుతుంది. మీరు సకాలంలో క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించినప్పటికీ క్రెడిట్ స్కోర్ పడిపోతుంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందన్న అనుమానం కూడా వస్తుంటుంది. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. ఈ క్రెడిట్ వినియోగ నిష్పత్తి మీకు అందుబాటులో ఉన్న మొత్తం క్రెడిట్‌లో మీరు ఎంత ఉపయోగిస్తున్నారో చూపిస్తుంది. దీనిని 30% లోపు ఉంచాలి. మీరు మీ క్రెడిట్ కార్డ్ లిమిట్ మొత్తాన్ని ఉపయోగిస్తున్నా లేదా భారీ బకాయిలను మోస్తున్నా, మీరు ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారని బ్యాంకులకు తెలిసిపోతుంది. తద్వారా మీ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.మీరు క్రెడిట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడల్లా అది మీ క్రెడిట్ నివేదికపై ప్రభావం పడుతుంది. పదేపదే దరఖాస్తు చేసుకున్నప్పుడు అది రిజెక్ట్ అయితే కూడా స్కోర్ తగ్గుతుంది. ఇది మీ స్కోర్‌ను తాత్కాలికంగా తగ్గిస్తుంది.